

చిట్యాల: పేరేపల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జనవరి 25 : నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పేరెపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, బొంగోని చెరువులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి, గ్రామ పంచాయతీ భవనానికి, వెలిమినేడులో రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల రూపు రేఖలను మార్చి ప్రజల్లో గుణాత్మక మార్పు తేవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బీ.లాజర్, డీఈ నర్సింహ, సర్పంచులు అంతటి వెంకటేశం, సామిడి మోహన్ రెడ్డి, దేశబోయిన మల్లమ్మ, జనగాం రవీందర్, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేశ్, నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, కాటం వెంకటేశం, బట్టు అయిలేశ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

చిట్యాల: పీఏసీఎస్ పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేయాల ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రఘుమారెడ్డితో డీసీఓ కిరణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, అజిత్ రెడ్డి, గంగాపురం భాస్కర్, కొంపెల్లి వెంకట్ రెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కాటం వెంకటేశం, కంచర్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

## కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేయించాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 25: పెంపుడు, వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేయించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత రేబిస్ నివారణ టీకాల కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని పశువైద్యశాలలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, కుక్కలను పెంచుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, పశువైద్యులు దుర్గా రమాదేవి, అనుదీప్, సందీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటరు ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఆర్డీఓ చెన్నయ్య ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## షాపల్లిలో వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

- ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలు

నార్కట్‌పల్లి, జనవరి 25 : మండలంలోని షాపల్లి గ్రామంలోగల కమలాద్రి లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో గురువారం ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నర్సింహాచార్యులు, రాకేశచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు అర్చకులు ఎమ్మెల్యే వీరేశానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూది మెట్ల సత్తయ్య, బత్తుల ఊషయ్య, సట్టు సత్తయ్య, సిద్దగోని స్వామి, రాధారపు విజయలక్ష్మి, కొండయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, సిలువేరు గిరి పాల్గొన్నారు. అలాగే నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, సర్పంచులు బద్దం వరమ్మా రాంరెడ్డి, ఉపేందర్, నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**లింకు డాక్యుమెంట్ పోయినది**

శ్యాం ప్రసన్న రావు పెరుమాల్ల S/o (లేట్) బక్కులు, శ్రీరాంనగర్ కాలని, నల్లగొండ నివాసికి చెందిన శ్రీరాంనగర్ కాలనీలో సర్వే నెం.1280లో 259గజాల ఒపెన్ హౌస్ ప్లాట్ యొక్క లింకు డాక్యుమెంట్ (నెం.596/1985) పానగల్ ఫ్లై ఓవర్ నుండి రామగిరి బైక్‌పైన వెల్తుండగా పోయినది దొరికినవారు సంప్ర||9848489001.

NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్
- జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవం



నకిరేకల్ : ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్



మిర్యాలగూడ : ఓటర్లకు ఐడీ కార్డులు అందిస్తున్న ఆర్డీఓ చెన్నయ్య

నకిరేకల్, జనవరి 25 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం నకిరేకల్ లో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో ఇందిరా గాంధీ సెంటర్‌లో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ రమేశ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎస్‌ఐలు గోపికృష్ణ, సుధీర్, ఎంపీఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.

మునుగోడు/ కట్టంగూర్/ నార్కట్‌పల్లి/ శాలిగౌరారం/చిట్యాల/మర్రిగూడ /కేతేపల్లి : జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా అన్ని మండలకేంద్రాల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థినులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, తాసీల్దార్లు, ఎంపీడీఓ, రెవెన్యూ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవరకొండ : ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

### ఓటు హక్కును వినియోగించుకోవాలి

దేవరకొండ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆర్డీఓ శ్రీరాములు సూచించారు. గురువారం దేవరకొండలో స్పోర్ట్స్ అసోసియేషన్, రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సంతోష్, ఎంఈఓ మాతృనాయక్, ఎస్‌ఐ సతీష్, డీటీ అనిల్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి, చింతపల్లి, చందంపేట, పీఏపల్లిలో ర్యాలీ నిర్వహించారు.

### ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

మిర్యాలగూడ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఆర్డీఓ బి.చెన్నయ్య అన్నారు. గురువారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు విద్యార్థులతో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, డీటీ కల్పన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని దామరచర్ల, వేములపల్లి, అడవిదేవులపల్లి, మాడ్గులపల్లి మండల కేంద్రాల్లోనూ ఓటరు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. హాలియా, నిడమనూరు, త్రిపురారం, పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల్లో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆసరా పింఛన్ల పంపిణీ

చందంపేట, జనవరి 25 : ఆసరా పింఛన్లను ఈ నెల 26 నుంచి 31 వరకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ రాములునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వితంతు, వికలాంగులు, వృద్ధాప్య, ఒంటరి మహిళలు, పింఛన్ లబ్ధిదారులు తమ పరిధిలోని పోస్టాఫీస్ వద్ద తీసుకోవాలని సూచించారు.

## పద్మశాలి సంఘం పలివెల కార్యవర్గం

మునుగోడు,జనవరి 25 : మండలంలోని పలివెల గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా చెరుకు కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా బడుగు సత్తయ్య, కార్యదర్శిగా పూల వెంకటేశం, కోశాధికారిగా మేకల గోపాల్, సభ్యులుగా పున్న శ్రీనివాస్,గుర్రం శ్రీనివాస్, కోణం మురళి, బడుగు గోవర్ధన్, రాపోలు మురళి ఎన్నికయ్యారు.

## టీఎస్ యూటీఎఫ్ కొండమల్లేపల్లి మండల కార్యవర్గం

కొండమల్లేపల్లి, జనవరి 25 : టీఎస్ యూటీఎఫ్ మండల కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గనిమళ్ల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంజీవకుమార్, ఉపాధ్యక్షులుగా మాదాసు విజయ, గాదె జార్జిరెడ్డి, కోశాధికారిగా బొడ్డుపల్లి వెంకట్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిది కులతత్వ పోకడ : జాజుల

మిర్యాలగూడ, జనవరి 25: సీఎం రేవంత్‌రెడ్డి కులతత్వ పోకడ అనుసరిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో బీసీలకు టికెట్ల కేటాయింపు నుంచి మొదలు ఆయన రెండు నెలల పాలన వరకు సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలకు అవకాశాలు కల్పించాలని, లేక పోతే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

### రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ రవి

చిట్యాల, జనవరి 25 : రోడ్డు భద్రతపై విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఇరుగు రవి అన్నారు. చిట్యాలలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, బాలగోని లింగయ్య, రంగినేని అనిత, మహ్మద్ ఫరీద్, వేలుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని వినతి

మిర్యాలగూడ, జనవరి 25: రవాణా రంగ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం రవాణాశాఖ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు మల్లు గౌతం రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు రామ్మూర్తి, సత్యనారాయణ రావు, శేఖర్‌రెడ్డి, ఎస్‌కే.బాబా, సైదులు పాల్గొన్నారు.

## బాలల కథల బండి పుస్తక రచయితకు పురస్కారం

చిట్యాల, జనవరి 25 : ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యార్థులు రాసిన కథలతో 2022లో వెలువరించిన బాలల కథల బండి పుస్తకం డాక్టర్ చింతోజు బ్రహ్మయ్య బాలమణి పురస్కారానికి ఎంపికైనట్లు పుస్తక సంపాదకుడు పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణ తెలిపారు. 2022లో వట్టిమర్తి పాఠశాలలో నిర్వహించిన కథా కార్యశాలలో విద్యార్థులు రాసిన కథలతో ఈ పుస్తకాన్ని ప్రచురించినట్లు వారు తెలిపారు. పుస్తక సంపాదకులు వట్టిమర్తి పాఠశాలలో పనిచేస్తుండడంతో ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేశ్ సంపాదకులను సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు కే.అరుణకుమారి, ఎన్.యాదయ్య, డీ.సూర్య ప్రకాశ్, నర్సింహ, ఎం.నీరజ, బీఆర్ రాజు, మధుసూధన్, జయశ్రీ పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అందజేత

నీలగిరి, జనవరి 25 :నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన 30 సెల్‌ఫోన్లు డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి గురువారం బాధితులకు ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరగా పట్టుకోవడానికి CEIR అనే వెబ్ సైట్ లో వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్‌ను సులభంగా రికవరి చేసుకునే అస్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టూ టౌన్ సీఐ పీ.ఎన్.డి ప్రసాద్,ఎస్‌ఐ నాగరాజు, కానిస్టేబుల్ బాలకోటి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

దేవరకొండ, జనవరి 25: పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. పీఏపల్లి మండలంలోని గట్టునేలిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిన్నబోయిన భిక్షమయ్య ఇటీవల మృతి చెందాడు. అతడికి పార్టీ బీమా కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కును గురువారం రవీంద్రకుమార్ అందించి మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసే వారికి బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్గూరి వల్లపురెడ్డి, నాయకులు తోటకురి పరమేశ్, సైదులు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఆంజనేయులు, శంకర్‌నాయక్, నర్సింహ, కిష్టనాయక్, బాలు, నాగరాజులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో రామలింగేశ్వరుడి కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, జనవరి 25 : పౌర్ణమి సందర్భంగా గురువారం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇన్‌చార్జి ఈఓ నవీన్ భక్తులకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. అలాగే గోపాలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి గుట్టపై రుక్మిణి సత్యభామ సమేత స్వామివారి కల్యాణం నిర్వహించారు.



విద్యార్థినికి పట్టా అందిస్తున్న ఎంజీయూ వీసీ గోపాల్‌రెడ్డి, ఎన్‌సీటీఈ సభ్యుడు శంకర్

## డీవీఎం ఎంఈడీ కళాశాలలో కాన్వొకేషన్ వేడుక

రామగిరి, జనవరి 25: నల్లగొండ పట్టణంలోని చర్లపల్లిలో గల డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ - ఎంఈడీలో 2021-23 విద్యా సంవత్సరంలో ఎంఈడీ పూర్తి చేసిన ప్రథమ బ్యాచ్ విద్యార్థులకు గురువారం కాన్వొకేషన్(స్నాతకోత్సవం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్‌సీటీఈ సభ్యుడు డాక్టర్ పి.శంకర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమా వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఎంతో మందికి ఉపాధ్యాయ శిక్షణ అందించి ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థిరపడేలా చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఎంఈడీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గంగాధర్‌రావు, కాన్వొకేషన్ కన్వీనర్, వైస్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల సూపరింటెండెంట్ చొల్లేటి శ్రీధరాచారి, ప్రిన్సిపాళ్లు బి.నారాయణరెడ్డి, ఎన్.శ్రీదేవి, జె.పుష్పాంజలి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పదవీకాలం పొడిగించాలి

- సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు డేవిడ్

నిడమనూరు, జనవరి 25 : గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పొడిగించాలని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పోలె డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించే అవకాశం లేనందున ఎన్నికలయ్యే వరకు సర్పంచులనే పర్సన్ ఇన్‌చార్జీలుగా కొనసాగించాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. సమావేశంలో సర్పంచులు అంకతి నర్మదావెంకటరమణ, కొండా కృష్ణవేణీశ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, ముంగి జ్యోతీశివమారయ్య, అర్వ స్వాతి, పిల్లి రమేశ్, వంకా బ్రహ్మన్న, అండాలూరాంబాబు, నన్నెబోయిన రామలింగమ్మారవి, గుండెబోయిన రాంబాబు, ఊర రవి పాల్గొన్నారు.

## అంగడి స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతి

నార్కట్‌పల్లి, జనవరి 25 : నార్కట్‌పల్లిలోని కూరగాయల అంగడి స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించి ఆ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించుకోవాలని కోరుతూ నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. 2023 జూన్‌లో పాలకవర్గం చేసిన తీర్మానాన్ని అమలు చేయాలన్నారు.

## పద్మశాలి సంఘానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 25: పద్మశాలి సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలో పద్మశాలి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పద్మశాలిలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పద్మశాలిల సమస్యలు పరిష్కరించానని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ పున్నా రాములు, అధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లు, నాయకులు సిరిప్రోలు వెంకటపతి, రాపోలు వీరమోహన్, సభ్యులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## విహారయాత్రలో విషాదం

- కారు పల్టీకొట్టి యువకుడి మృతి

నేరేడుగొమ్ము(చందంపేట), జనవరి 25 : హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు బీఫార్మసీ కళాశాలకు చెందిన ఐదుగురు యువకులు చేపట్టిన విహార యాత్రలో విషాదం చోటు చేసుకుంది. వారు ప్రయాణిస్తున్న కారు పల్టీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా.. నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన ప్రకారం.. హైదరాబాద్‌లోని ప్రైవేటు బీఫార్మసీ కళాశాలకు చెందిన ఐదుగురు యువకులు విహార యాత్ర నిమిత్తం కారులో వైజాక్ కాలనీకి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగర్ వెనుక జలాల్లో ఆహ్లాదంగా గడిపారు. రాత్రి తిరుగు ప్రయాణంలో కారును అతివేగంగా నడుపడంతో అదుపు తప్పి వైజాక్ కాలనీ సమీపంలో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన రాఘవేంద్ర గౌడ్(23) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

మిర్యాలగూడ రూరల్, జనవరి 30 : గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఆలగడప సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండలం నర్సయ్యగూడెం గ్రామానికి చెందిన నన్నెపంగు మహేశ్(22) తండ్రి మరణించడంతో మిర్యాలగూడ మున్సిపాల్టీ పరిధిలోని గాంధీనగర్‌లో తల్లితో కలిసి నివాసముంటున్నాడు. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి తల్లితో గొడవపడిన మహేశ్ స్వగ్రామమైన నర్సయ్యగూడెం వెళ్తానని చెప్పి బయల్దేరాడు. ఆలగడప సమీపంలో రోడ్డు వెంట నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం అందించగా.. అంబులెన్స్‌లో మిర్యాలగూడ ప్రాంతీయ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అప్పుల బాధతో స్వర్ణకారుడి ఆత్మహత్య

నీలగిరి, జనవరి 25 : అప్పుల బాధతో పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన స్వర్ణకారుడు నవ్వునూరి కృష్ణమోహన్ (45) బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లవారుజామున ఆయన భార్య చూసి 108కు ఫోన్ చేయగా అప్పటికే మృతి చెందినట్లు వారు నిర్ధారించారు. మృతుడు ఇటీవల ఇంటిని నిర్మించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.


**పత్రిక ప్రకటన**

ఇందుమూలముగా నా యొక్క క్లయింట్ అయిన శ్రీ కంబాల భవాని, భర్త: చింతల మధుబాబు, వ:30, నివాసం: ఇంటి నెం.3-87/బి, అమీనాబాద్ గ్రామం, అంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ వారి సూచనలు మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా,

నా యొక్క క్లయింటుకు సూర్యాపేట జిల్లా, కోదాడ టౌన్ & మండలం, కోదాడ మున్సిపల్ & రెవెన్యూ పరిధిలో, బ్లాక్ నెం.3, సర్వే నెం.191లో ఖాళీ స్థల విస్తీర్ణం చ.గ.221.6లు గల ప్లాట్ ఆమే పేరుతో కోదాడ సబ్ రిజిస్టారు కార్యాలయం నందు రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు నెం.4957/2022 ద్వారా ఆమెకు సంక్రమించియున్నది నా యొక్క క్లయింటు తన పనుల నిమిత్తం తేది:24-01-2024న సుమారు ఉదయం 11 గంటల సమయంలో నల్లగొండకు వెళ్ళినారు. అక్కడ నాగార్జున కాలనీ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (ఒరిజినల్ లింక్ దస్తావేజు) విక్రయ దస్తావేజు నెం.279/2010 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజును నా యొక్క క్లయింటు అయిన శ్రీ కంబాల భవాని గారు ఏదేని బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గాని, ఏ విధమైన తాకట్టు గాని, కుదవ పెట్టట గాని చేసియుండలేదు.

ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రతులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దారిమాల వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింటును ఏ విదంగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

సం/- షేక్ కరీముల్లా,
అడ్వకేట్
సాయి అపార్ట్‌మెంట్ ఎదురుగా, భవానినగర్, కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా,
సెల్:9705178603

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని దాని యజమాని మరియు స్వాధీనదారు అయిన వడ్డేపల్లి శ్రీశైలం తండ్రి వి. వెంకటేశం, వయస్సు సుమారు 48 సం||లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నం. 1-95, తాళ్లవెల్లంల గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా, ప్రస్తుత నివాసం: ప్లాట్ నం. 77 & 78, వినాయక నగర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా గారి నుండి కొనుగోలు చేసే ఉద్దేశ ప్రతిపాదన కలిగి యున్నారు.

పై సదరు వ్యవహారమునకు సంబంధించి ఏదైనా అభ్యంతరం గల మరియు షెడ్యూలు ఆస్తిలో ఏదైనా హక్కు, టైటిల్ మరియు క్లెయిమ్ కలిగియున్న ఎవరైనా వ్యక్తి (వ్యక్తులు), నేటి నుండి (10) రోజులలోగా దిగువ సంతకందారుకు మద్దతు డాక్యుమెంట్లతో తమ అభ్యంతరాలను తాము తెలియజేయవలెను, లేనిచో నా క్లయింటు పై సదరు వ్యవహారము పూర్తిచేసుకొనుటకు ముందుకు సాగుతారు మరియు ఆ తరువాత ఎట్టి అభ్యంతరమైనను చెల్లనిదిగా పరిగణించబడును.

**షెడ్యూలు ఆస్తి**

నల్గొండ జిల్లా, చిట్యాల రెవెన్యూ మండలం, పెదకాపర్తి రెవెన్యూ గ్రామం & జి.పి. వద్ద గల ఎ. 6-26 గుంటల విస్తీర్ణపు సర్వే నం. 833/అ మరియు సర్వే నం. 835/అ/2/2లో ఎ.1-09 గుంటలు, సర్వే నం. 835/అ/1లో ఎ. 0-33 గుంటల విస్తీర్ణం, మొత్తం విస్తీర్ణం ఎ. 8-28 గుంటలు కలిగిన వ్యవసాయ మెట్ట భూమి యావత్తు మరియు దాని **సరిహద్దులు: ఉత్తరం:** పోరుగువారి భూమి, **దక్షిణం:** జాతీయ రహదారి నం. 65, **తూర్పు:** డాల్ఫిన్ ఫుడ్ ఇండియా లిమిటెడ్ భూమి, **పశ్చిమం:** వడ్డాది సీతారాంమూర్తి భూమి.

తేది: 25-01-2024

సం/- M/s. మిట్టపల్లి శ్రీనివాస్
న్యాయవాది
#2-41, ఛాంబర్ నం. 205, అరుంధతి అపార్ట్‌మెంట్ సాయినగర్, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060.
టెలి. నం. 9989047729, 8328586045